# నేడు కలెక్టరేట్‌లో పిజిఆర్‌ఎస్

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** ఈనెల 28వ తేదీన సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్‌ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో 7వ తేదీ సోమవారం ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్‌లో కూడా వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే నమోదైన అర్జీల గురించి వాటి స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

**నేడు పోలీసుశాఖలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక**

చిత్తూరు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్' (ప్రజల ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం) సోమవారం ఉదయం 10.30గంటలకు పాత డిపిఓ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను పోలీస్ అధికారులకు నేరుగా తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. నగర పాలక సంస్థలో నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కర వేదికను సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ నరసింహప్రసాద్ కోరారు.

# ఉపాధిలో అవినీతికి చెక్..

- ఉపాధి హామి చట్టంలో కొత్త రూల్స్..
- ఆగస్టు 1వ తేదీ నుంచి అమలు..
- రెండు పూటలా ఫొటోలు తీయాల్సిందే..
- కఠినతరం కానున్న నిబంధనలు..
- ఇకపై ఫేక్ మస్టర్లకు చెల్లి చీటీ..
- ఏఐ టెక్నాలజీతో యాప్ అనుసంధానం..

**ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి):** ఉపాధి హామీ చట్టంలో శ్రామికులు పనికి రాకుండా వచ్చినట్లు హాజరు వేసుకోవడం, చేయని పనులకు చేసినట్లుగా రికార్డులో నమోదు చేయడం వంటి అక్రమాలు ఎన్నో తరచూ వెలుగు చూస్తున్నాయి. ఎన్ని సంస్కరణలు తీసుకొచ్చిన వాటికి మాత్రం అడ్డుకట్ట పడటం లేదు. క్షేత్రస్థాయిలో జరిగే అవకతవకలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సరికొత్త విధానాన్ని చేపట్టింది. పని చేసే ప్రదేశంలో కూలీలకు రెండుసార్లు ఫోటోలు తీసి ఆన్లైన్లో పొందుపరచాలని తాజాగా విడుదల చేసిన ఉత్తర్వులో పేర్కొంది. ఆగస్టు నెల 1వ తేదీ నుండి ఈ నిర్ణయాన్ని అమల్లో తీసుకురానుంది.

నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్‌లో కార్మికుల ఫోటోలను అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఫస్ట్ ఫోటో ఉదయం 9 గంటలకు తీసి అప్లోడ్ చేయాలి. తర్వాత ఫోటో సాయంత్రం నాలుగు గంటలకు తర్వాత తీయాల్సి ఉంటుంది. ఫీల్డ్ అసిస్టెంట్లు తీసే ఈ ఫోటోలను పంచాయతీ కార్యదర్శులు నిరంతరం పర్యవేక్షించి ఎంపీడీవోకు నివేదిక ఇవ్వాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అంతేకాకుండా మండల స్థాయి అధికారులు ఎన్ని ఫోటోలు సరిగ్గా తీశారు ఎన్ని తీయలేదని అనేవి చెక్ చేయాలి. అన్ని గ్రామాల నుంచి వచ్చిన వాటిలో 20 శాతం వివరాలను జిల్లా అధికారులకు పంపించాలి. జిల్లా ఆఫీసులో ప్రతి ఫోటోను జాగ్రత్తగా భద్రపరచాలని కేంద్రం ఆదేశించింది. గ్రామస్థాయి నుంచి వచ్చిన ఫోటోలు సరిగ్గా ఉన్నాయా లేదా ఇతర ఫోటోలు యాప్‌లో లోడ్ చేశారా.. అటెండెన్స్‌లో ఏమైనా... వ్యత్యాసాలు ఉన్నాయా.. అనే విషయాలను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయాల్సి ఉంటుంది. ఈ పథకాన్ని పక్కాగా అమలు చేసేందుకు గ్రామస్థాయిలో విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది ఎప్పటికప్పుడు రివ్యూ జరిపి అవకతవకలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది.

మండలంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

**ఏఐ ఇట్టే పసిగట్టేస్తుంది...**

ఉపాధి హామీ చట్టంలో చేపట్టే ఏ పనినైనా ఆ పని మంజూరు సమయంలో ఆ పని ప్రదేశంలో జిఓ టాకింగ్ వివరాలను నమోదు చేయడం కొన్ని ఏళ్ల నుండి అమలులో ఉంది. అయితే ఇప్పుడు మంజూరు సమయంలో ఆ పని ప్రదేశంలో పేర్కొనే జియో టాకింగ్ వివరాలను కేవలం 10 మీటర్ల పరిధిలో కూలీల రోజు వారి హాజరు. రెండు విడతల ఫోటోలు తీస్తూనే యాప్‌లో నమోదుకు వీలుండేలా యాప్‌ను ఆధునికరించింది. ఒకరిద్దరితోనే వేరువేరు ఫోటోలతో ఎక్కువమంది హాజరైనట్లు మాస్టర్లు నమోదు చేయడం మాస్టర్ నమోదుకు వీలు లేకుండా ఏఐ టెక్నాలజీ సాయంతో పటిష్ఠ చర్యలు తీసుకున్నారు. ఒక వ్యక్తిని ఒకేరోజు రెండు మూడు మస్టర్లకు సంబంధించిన ఫోటోల్లో నమోదు చేసేందుకు ప్రయత్నిస్తే ఏఐ ఇట్టే పసిగట్టేస్తుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్ సంబంధించి చిత్తూరు జిల్లాలో జిల్లా పాదకసంచాలకులు రవికుమార్ 31 మండలాలకు సంబంధించిన ఏపీఓలకు, క్లస్టర్ ఏపీ డీలకు సమావేశం నిర్వహించి ఉపాధి హామీ చట్టం అమలు పగడ్బందీగా పారదర్శకత జవాబుదారీతనంగా చేపట్టి గ్రామీణ స్థాయిలోని పేద ప్రజలకు పనులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. అవకతవులు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**ఉపాధిలో కొత్త కండీషన్లు ఇవే..**

1. ఇకపై కూలీలకు డబ్బులు రావాలంటే పనిచేసే చోట కూలీలను రెండుసార్లు ఫొటో తీసి ఆన్‌లైన్‌లో పొందుపరచాలి.
2. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ యాప్లో కార్మికుల ఫొటోలను అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఫస్ట్ ఫొటో ఉదయం 9గంటలకు తీసి అప్‌లోడ్ చేయాలి. తర్వాతి ఫొటో సాయంత్రం 4గంటలకు తర్వాత తీయాల్సి ఉంటుంది.
3. ఫీల్డ్ అసిస్టెంట్లు తీసే ఈ ఫొటోలను పంచాయతీ సెక్రెటరీలు నిరంతరం పర్యవేక్షించి ఎంపీడీవోకు నివేదిక ఇవ్వాలని కేంద్రం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.
4. అంతేకాకుండా మండల స్థాయి అధికారులు ఎన్ని ఫొటోలు సరిగ్గా తీశారు, ఎన్ని తియ్యలేదని అనేవి చెక్ చేయాలి.
5. అన్నీ గ్రామాల నుంచి వచ్చిన వాటిలో 20శాతం వివరాలను జిల్లా అధికారులకు పంపించాలి. జిల్లా ఆఫీసులో ప్రతి ఫొటోను జాగ్రత్తగా స్టోర్ చేయాలని కేంద్రం తెలిపింది.

## వక్ఫ్ బోర్డు భూములు కాపాడండి

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** వక్ఫ్ బోర్డు చైర్మన్ హాజీ అబ్దుల్ అజీజ్‌ని ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ రషీద్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి వివిధ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షించాలని కోరారు. అనంతరం ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను ఛైర్మన్ దృష్టి తీసుకొచ్చి చర్చించడంతోపాటు ముస్లిం ఐక్య వేదిక నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు.

## ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులుగా రమేష్

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా కార్యదర్శిగా రమేష్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆదివారం స్థానిక ఎన్జీవో భవన్లో చిత్తూరు జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 14 తాలూకా అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి జిల్లా కార్యదర్శిగా రమేష్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా మహిళ విభాగానికి చెందిన ఆర్.పూమాలని ఖాళీ పోస్టుకు నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు జిల్లా అధ్యక్షులు పెంచలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కేవి.రాఘవులు, జిల్లాలోని 14 తాలూకా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్జీవో జిల్లా అధ్యక్షులు రాఘువులు

### ఏనుగుల దాడిలో మృతి చెందిన

# రైతు కుటుంబానికి రూ.10 లక్షలు అందజేత

- శోక సంద్రంలో దిగువ కొత్తూరు
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డిఎఫ్ఓ

**ప్రజాశక్తి- సోమల**

సోమల మండలం ఆవులపల్లి పంచాయతీ దిగువ కొత్తూరు గ్రామానికి చెందిన రామకృష్ణ రాజు (45) ఏనుగుల దాడిలో శనివారం సాయంత్రం మృతి చెందిన సంఘటన తెలిసిందే. శనివారం సాయంత్రం ఈ సంఘటన జరగగా ఆదివారం ఉదయం జిల్లా అటవీ అధికారిని భరణి ఇతర అటవీ శాఖ సిబ్బంది దిగువ కొత్తూరుకు చేరుకుని మృతి చెందిన రైతు కుటుంబంతో, గ్రామస్తులతో మాట్లాడి సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం రైతు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని రూ.10 లక్షల చెక్కును మృతుడి భార్య రాధికకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఏనుగుల భారినపడి పంటలు కోల్పోతూ అప్పులపాలవుతూ తాము నరకయాతన అనుభవిస్తున్నామని ఇప్పుడు మనుషుల ప్రాణాలు తీసేందుకు కూడా ఏనుగులు వెనుకాడడం లేదని ఈ పరిస్థితులలో తమకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలని శాశ్వత పరిష్కారం కావాలని శనివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో మృతదేహంతో గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అటవీ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే రైతు మృతి చెందాడని అడవిలో చిన్న వెదురు, కట్టెలు, రైతులు వ్యవసాయం కోసం కొట్టుకు వస్తే వాటిని పట్టుకుని వేలకు వేలు జరిమానాలు వేస్తారని ఏదైనా అడవి జంతువు చనిపోతే క్షణాల్లో సంఘటన స్థలానికి వచ్చే అటవీశాఖ అధికారులు 12 గంటల తర్వాత తీరిగ్గా సంఘటన స్థలానికి చేరుకోవడం ఎంతవరకు సమంజసం అని గ్రామస్తులు ఆగ్రహంతో ఫారెస్టు అధికారులను ప్రశ్నించారు. రూ.10 లక్షల చెక్కు అందజేస్తే ఆ కుటుంబం ఎలా బతకాలని, మృతుడికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని వారి చదువు బాధ్యత పూర్తిగా ప్రభుత్వం భరించాలని, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా అటవీ శాఖ అధికారిని భరణి మాట్లాడుతూ సంఘటన జరగడం రైతు మృతి చెందడం బాధాకరమని కనీసం మూడు నెలల పాటు రైతులు అటవీ సమీప ప్రాంతాలలో నాలుగు గంటల లోపు ఇండ్లకు చేరుకోవాలని సంఘటన జరిగిన ప్రాంతానికి కనీసం ఒక నెలపాటు ఎవరు వెళ్ళవద్దని ఏనుగులు మళ్లీ వచ్చి ఏదైనా దాడి చేసే అవకాశం ఉందని తెలిపారు. ఏనుగులు ముఖ్యంగా అడవిలో నీళ్లు లేక పొలాల వద్ద డ్రమ్ముల్లో ఉన్న నీటిని తాగడానికి వస్తున్నాయని అన్నారు. ఏనుగుల భారి నుండి కాపాడుకునేందుకు తేనెటీగల పెంపకం చేస్తే తేనెటీగలు ఉండే చోటుకు ఏనుగులు వచ్చే అవకాశం లేదని రైతులు కూడా దీనిపై దృష్టి సారించాలని కోరారు. అలాగే మృతుని కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు. అటవీ శాఖ అధికారుల ఫోన్ నెంబర్లు పెద్ద ఉప్పరపల్లి, ఆవులపల్లి, అన్నెమ్మగారిపల్లి, పేటూరు పంచాయతీలలో అక్కడక్కడ గోడలకు రాసి ఉంచాలని ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఎవరైనా అధికారులకు ఫోన్ చేస్తే వెంటనే సంఘటన స్థలానికి వచ్చే అవకాశం ఉంటుందని గ్రామస్తులు అటవీశాఖ అధికారులను కోరారు. ఇందుకు డిఎఫ్ఓ అంగీకరించి వెంటనే ఆ ఏర్పాట్లు చూస్తామని హామీ ఇచ్చారు. రామకృష్ణ రాజు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు అంగీకరించకపోవడంతో ప్రజలు పెద్దలు వారిని ఒప్పించి పోస్టుమార్టం నిర్వహించేందుకు పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రైతు రామకృష్ణ రాజు ఏనుగుల దాడిలో మృతి చెందడంతో దిగువ కొత్తూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు తండ్రి మృతదేహం వద్ద రోదిస్తూ ఉంటే చుట్టూ ఉన్న మహిళలు గ్రామస్తులు కంట తడి పెట్టడం కనిపించింది.

సంఘటన స్థలం వద్ద జిల్లా ఫారెస్ట్ అధికారిని భరణి, రూ.10 లక్షల చెక్కును అందిస్తున్న అటవీ శాఖ అధికారులు

మృతుడి కుటుంబాన్ని ఓదార్చుతున్న డిఎఫ్ఓ

### రైతుల కుటుంబానికి రూ.25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి

- సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు

చిత్తూరు జిల్లాలో నిరంతరం రైతులు, పంటలపై ఏనుగులు దాడి చేస్తున్న వాటిని నివారించడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైంది. సోమల మండలంలో ఏనుగుల దాడిలో చనిపోయిన రామకృష్ణ రాజు కుటుంబానికి రూ.25లక్షల నష్టపరిహారం చెల్లించడంతోపాటు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. శనివారం రాత్రి ఏనుగు రైతుపై విచక్షణ రహితంగా దాడి చేసి చంపేయడం వంటి ఘటనలు జిల్లాలోని కుప్పం, పలమనేరు ప్రాంతంలోనూ గతంలో జరిగాయని, సోమల ప్రాంతంలోనూ గత రెండు నెలలుగా ఏనుగుల గుంపు పంటలపై దాడి చేస్తూ సంచరిస్తున్నా అటవీశాఖ అధికారులు పట్టించుకోకపోవడం వలనే రైతులపై దాడులు జరుగుతున్నాయి. ఫారెస్ట్ అధికారులు ఏనుగుల నివారించడంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నారు. దాడి చేసినప్పుడు ప్రభుత్వం అధికారులు తూతూ మంత్రంగా రైతులకు న్యాయం చేస్తామని చెప్పి వెళ్లిపోతున్నారు తప్ప నెలల తరబడి అటవీ సమీప ప్రాంతాల్లో ఏనుగులు తిష్టవేసుకుని ఉన్నా వాటిని తిరిగి అడవుల్లోకి పంపే మార్గం చూడటం లేదు. ఆ ప్రాంతాలకు వెళ్లకండని అని, చీకటి పడ్డాక ఒంటరిగా తిరగొద్దని చెబుతున్నారు తప్ప సరైన పరిష్కార మార్గం చూపడం లేదు. అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఏనుగులు దాడులను నివారించడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని కర్ణాటక నుంచి కుంకీలు తీసుకొచ్చినామని చెప్తున్నారు తప్ప వాటి వలన ఎక్కడా సత్ఫలితాలు ఇవ్వలేదు. కుప్పం నుంచి పలమనేరు వరకు సోమల తదితర ప్రాంతాల్లో ఏనుగుల దాడుల నుండి కాపాడడానికి ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించకపోవడం దారుణం. ఏనుగుల నివారణకు సోలార్ కంచె వేయడం, పూడిపోయిన కందకాలను తిరిగి తవ్వించడం, ఏనుగులకు అడవులకు సమీపంలో ఆహారం, నీరు ఏర్పాటు చేయడంలో పూర్తిగా ప్రభుత్వం, అధికారులు వైఫల్యం చెందారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో ప్రత్యామాయ మార్గాలు ఏర్పాటు చేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలి.

### సీనియర్ సంపాదకులు, సామాజిక సాహిత్య విశ్లేషకులు

# శ్రీనివాస్‌కు కె.ఎన్.జయమ్మ స్ఫూర్తి పురస్కారం

డాక్టర్ కె.శీనివాస్

**ప్రజాశక్తి- పలమనేరు:** సామాజిక కార్యకర్త, సాహిత్య విశ్లేషకులు, ఆంధ్రజ్యోతి దినపత్రిక పూర్వ సంపాదకులు, ఉపన్యాసకులు, డాక్టర్ కె. శ్రీనివాస్‌కు కె.ఎన్. జయమ్మ స్ఫూర్తి పురస్కారాన్ని పలమనేరులోని లయన్స్ క్లబ్‌లో ఆగస్టు 8వ తేదీ శుక్రవారం జరిగే సాహిత్య కార్యక్రమంలో అందజేస్తున్నట్లు, అలాగే రూ.25వేలు నగదు అందచేయటం జరుగుతుందని కవి, రచయిత పలమనేరు బాలాజీ ఆదివారం ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. బాలాజీ మాట్లాడుతూ జర్నలిస్టుగా నాలుగు దశాబ్దాలకు పైగా డాక్టర్ కె.శ్రీనివాస్ రాసిన కథనాలు, సంపాదకీయాలు, చేసిన ఇంటర్వ్యూలు, సమకాలీన ప్రపంచ చరిత్రను కొత్త కోణంలో చూపిస్తాయని, వార్త అయినా కవిత్వం అయినా సమీక్ష అయినా, విమర్శ అయినా విశ్లేషణా వ్యాసం అయినా, ఉపన్యాసం అయినా, చర్చా కార్యక్రమం అయినా, సంపాదకీయం అయినా.. అన్ని సామాజిక సందర్భాలలో ధైర్యంగా నిజాలను మాత్రమే మాట్లాడే నిలువెత్తు తెలుగు అక్షరం, పీడితుల పక్షం వహించే సామాజిక కార్యకర్త, సాహిత్య విశ్లేషకులు, ఆంధ్రజ్యోతి దినపత్రిక పూర్వ సంపాదకులు, ఉపన్యాసకులు, డాక్టర్ కె.శ్రీనివాస్ అని అన్నారు. తెల్లారని తెలంగాణ, బుల్ డోజర్ సందర్భాలు, కె.శ్రీనివాస్ సంపాదకీయాలు, తెలంగాణలో సాహిత్య వికాసం, జూన్ 2, అనేక సందర్భాలు, కొత్త వంతెన, సంభాషణ ఇలా.. తెలుగు ప్రపంచానికి అవసరమైన అన్ని సందర్భాలలో విలువైన ఎన్నో పుస్తకాలను వెలువరించిన శ్రీనివాస్‌కు ఈ సంవత్సరం కె.ఎన్.జయమ్మ స్ఫూర్తి పురస్కారాన్ని అందించడం సంతోసంగా ఉందన్నారు. తన తల్లి జయమ్మ జ్ఞాపకార్థం గతంలో కథారచయిత సుంకోజి దేవేంద్రాచారికి 2023లో ఈ పురస్కారాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. కె.శ్రీనివాస్ మాట్లాడుతూ తన రచనలకు ఇప్పటికే తాపీ ధర్మారావు స్మారక పురస్కారం, సి.వై. చింతామణి అవార్డు, ఎన్.ఆర్. చందూర్ అవార్డు, డి. శ్రీపాదరావు అవార్డు, మాదల వీరభద్రరావు స్మారక పురస్కారం, దేవులపల్లి రామానుజరావు స్మారక సాహిత్య పురస్కారం, ముద్దా పద్మావతి రంగయ్య పురస్కారం, అరుణ్ సాగర్ విశిష్ట పాత్రికేయ పురస్కారం, ప్రపంచ తెలుగు సమాఖ్య వారి బిఎస్ఆర్ కృష్ణ స్మారక పురస్కారం, 2016 పురస్కారాలను పొందినట్లు తెలిపారు.

# ఇసుకను తవ్వేస్తున్నా పట్టించుకోరా..

**ప్రజాశక్తి- విజయపురం (నగరి):**

**నగరిలో ఇసుక మాఫియా ఆగడాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ఇసుక అక్రమాలు ఆగడం లేదు. తాజాగా ఇసుక అక్రమ తవ్వకాలను ఉమ్మడి చిత్తూరు జిల్లా కేంద్రంగా మారింది.**

నగరి మున్సిపాలిటీ పరిధి సత్రవాడలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. తెలుగుదేశం, వైసీపీ శ్రేణులు కలసి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. సత్రవాడ నుంచి ఇసుక క్వారీల నుంచి ట్రాక్టర్‌తో అక్రమంగా ఇసుక మాఫియా తరలిస్తుంది. ఒక్కరోజే వందల సంఖ్యలో ట్రాక్టర్లు తిరుగుతున్నాయి. పోలీసులు, రెవెన్యూ అధికారులు దాడులు చేసుకుని పట్టుకున్న ఇసుక మాఫియాదారులు తగ్గడం లేదు. తమిళనాడుతోపాటు పక్క రాష్ట్రాలకు ఇసుక అక్రమంగా తరలిస్తూ.. నిత్యం లక్షలాది రూపాయలను ఇసుక మాఫియా దండుకుంటుంది. సత్రవాడ నుంచి తమిళనాడుకు ప్రతిరోజు తరలిస్తున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు.

**ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా..**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక లోడింగ్ చేస్తున్నారంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుకను కొన్నేళ్లుగా తవ్వేసి.. తరలించి.. కోట్లు గడించారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొంతమంది కూటమి నాయకుల అండతో కొందరు నేతలు ఇసుక అక్రమ తవ్వకాలు ఆపడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.

ట్రాక్టర్లలో తరలిపోతున్న ఇసుక, నదిలో ఇష్టానుసారం ఇసుకను ట్రాక్టర్‌లో తరలిస్తున్న దృశ్యం

**రాత్రివేళ లారీలు, ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా..**

ఈ ఇసుక అక్రమ దందాకు కొందరు ప్రభుత్వ అధికారుల, అధికారపార్టీ నాయకుల అండదండలున్నాయనే విమర్శలు వస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణాను, వారి ఆగడాలతో జరుగుతున్న ప్రమాదాలను నియంత్రించాల్సిన పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని, నిత్యం రహదారులపై పోలీసులు గస్తీ తిరుగుతుండటం, మరో వైపున రెవెన్యూ, మైనింగ్ అధికారుల తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ ఈ అక్రమ ఇసుక దందా ఎలా కొనసాగుతుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ ఇసుక నుంచి దూర ప్రాంతాలకు రాత్రివేళ లారీలు, ట్రాక్టర్ల ద్వారా యథేచ్ఛగా తరలిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**అడుగంటుతున్న భూగర్భ జలాలు**

ఉమ్మడి జిల్లాలో ఉన్న నదులు, చెరువుల్లో సుమారు 40 నుంచి 50 అడుగుల లోతు వరకు మట్టిని తవ్వేసి.. ఇసుక తీసేస్తున్నారు. దీంతో భూగర్భ జలాలూ అడుగంటిపోతున్నాయి. దీనిపై గతంలో ప్రస్తుతం ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. వీటిని రక్షించుకోవాలన్న ఉద్దేశంతో తవ్వకాలను అడ్డుకుంటున్నామని గ్రామస్తులు చెప్పారు కలెక్టర్ సకాలంలో స్పందించి ఇసుక తవ్వకాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

**అధికారుల ప్రేక్షక పాత్ర..**

నాటి జగన్ పాలనలో అక్రమాలకు పూర్తిస్థాయిలో తెరదీసిన అధికార యంత్రాంగం అదే ధోరణి అవలంభించడం సర్వత్రా అనుమానాలకు తావిస్తోంది. ఈ అక్రమ ఇసుక అమ్మకాల వెనుక ఎవరి హస్తం ఉందనేది క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కూటమి ప్రభుత్వం ఇసుక అక్రమ అమ్మకాలపై దృష్టి పెట్టాలని పరిశీలకులు సూచిస్తున్నారు. ఇసుక అక్రమ అమ్మకాలు ఇలాగే కొనసాగితే నూతన ప్రభుత్వం అప్రదిష్ట పాలవుతుందని కూటమి శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, సంబంధిత మంత్రి ఇసుక అక్రమ అమ్మకాలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**ప్రభుత్వం ఎన్నిపాలసీలు తీసుకువస్తున్నా..**

ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేయడానికి కూటమి ప్రభుత్వం ఎన్ని రకాల పాలసీలు తీసుకువస్తున్నా క్షేత్రస్థాయి అధికారుల ఉదాసీన వైఖరి కారణంగా నీరుగారుతోంది. సామాన్యులు ఎక్కడైనా చిన్న చిన్న అవసరాల కోసం ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేసి, ఇబ్బందులు పెట్టే అధికారులు తమ కనుసన్నల్లో ఇసుకను తరలిస్తూ మామూళ్లు ముట్టజెప్పే వారికి మాత్రం సలాం కొడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఎవరైనా ప్రశ్నించినా, మీడియాపై దాడులకు తెగబడుతున్నారంటే ఇసుక మాఫియా ఆగడాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇటీవల ఈ ఇసుక మాఫియా ఆగడాలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇసుక అక్రమ దందాకు చెక్ పెట్టాల్సిన అవసరం ఎత్తయినా ఉంది. లేకపోతే మాఫియా ఆగడాలు పెరిగి, సామాన్యులపైనా దాడులు చేసే పరిస్థితి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'టీచింగ్ లైట్ ద రైట్ వే' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## విజ్ఞాన శాస్త్రాన్ని ఆసక్తికరంగా బోధించాలి

**ప్రజాశక్తి -గంగవరం:** విజ్ఞాన శాస్త్రాన్ని ఆసక్తి కరంగా బోధించి నప్పుడే పిల్లలు సులభతరంగా అర్థం చేసుకుంటారని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాబు అన్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కామానిపల్లెలో జెడిపి ఆధ్వర్యంలో ముద్రించిన 'టీచింగ్ లైట్ ద రైట్ వే' పుస్తకాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక రచయిత మణి సులభతరంగా ఎలా బోధించాలో అన్న విషయాలు పుస్తకంలో పొందుపరిచారని అభినందించారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో మణిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు వేణుగోపాల్ రెడ్డి, బాలసుందరం, ఉమా మహేశ్వర్ రెడ్డి, జెటిటీ ధనంజయ, వెంకట నరసయ్య, ప్రభాకర్, గౌతమి, శ్రీపురం సీతారామయ్య, విజయ్, పి తులసినాథం నాయుడు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం

- నేలమీదే ట్రాన్స్‌ఫార్మర్
- భయాందోళనలో ప్రజలు

**ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం):** పలమనేరు రూరల్ మండలం బోడిపల్లి గ్రామం లో గత ఐదు సంవత్సరాలుగా ట్రాన్స్‌ఫార్మర్ నేల మీదే బిగించి ఉండడంతో ప్రమాదం పొంచి ఉంది. అనేకసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా ప్రయోజనం లేదని గ్రామస్తులు అంటున్నారు. రెండు నెలల క్రితం ఇక్కడ రెండు పాడి ఆవులు కూడా చనిపోయాయి. చంటి పిల్లలు సైతం ఎక్కడ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరకు వెళ్లి ప్రమాదం కొని తెచ్చుకుంటారోనని భయం స్థానికులను వెంటాడుతోంది. ఈ పరిస్థితుల్లో పిల్లలను కంటికి రెప్పలా ప్రతిక్షణం చూడాల్సి రావడంతో కాపలా కాయాల్సి వస్తోందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే ఈ ట్రాన్స్‌ఫార్మర్ మార్చి నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదం లేకుండా ఏర్పాటు చేయాలని లేని పక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని స్థానికులు హెచ్చరించారు.

## పిల్లి గుండ్లపల్లిలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం :** ఎస్ఆర్ పురం మండలంలోని కటిక పల్లి గ్రామ పంచాయతీ పిల్లిగుండ్లపల్లి గ్రామానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, చిత్తూరు ఎమ్మెల్యే ఆదివారం విచ్చేశారు. కటిక పల్లి గ్రామపంచాయతీ పిల్లిగుండ్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు త్యాగరాజు నాయుడు గృహంలో జరిగిన ఓ కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. దీంతోపాటు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ , రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చిట్టిబాబు నాయుడు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. స్థానిక రాజకీయాలపై కాసేపు మాటా మంతి జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## క్రైం న్యూస్

### ట్రాక్టర్ రోటవేటర్ చోరీ

**ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి:** మండలంలోని కామినాయనిపల్లి గ్రామ రైతు మునిరత్నం కు చెందిన మహేంద్ర 241 ట్రాక్టర్ రోటవేటర్‌ను గుర్తు తెలియని దుండగులు అపహరించారు. రైతు వివరాలు మేరా గ్రామం పరిధిలోని హంద్రీనీవా కాలువ సమీపంలో తమ పొలం ఉండని అక్కడ షెడ్డు వేసుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం కడుపుతున్నామన్నారు. ఈ తరుణంలో తన సొంత ట్రాక్టర్ మడి దున్ని శుక్రవారం సాయంత్రం షెడ్డు వద్ద ఉంచానన్నారు. శనివారం ఉదయం అక్కడికి వెళ్లగా అక్కడ ఉంచిన ట్రాక్టర్ కనపడలేదని తెలిపారు. చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోయింది. బైరెడ్డిపల్లి రక్షక శాఖలో ఫిర్యాదు చేయగా వారు వెంటనే స్పందించి మండల లోని రహదారులలో అమర్చిన సీసీ కెమెరా ఫుటేజ్ ద్వారా పరిశీలిస్తున్నారు. పరిశీలించిన ఫలితం లేకపోయింది స్థానిక కథనం మేరకు హంద్రీనీవా కాలువ రహదారి నుండి దుండగులు ఎత్తుకుపోయి ఉంటారని కొంత మంది వాపోతున్నారు. దీనిపైన ఎస్ఐ పరశురాముడు రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్రజాశక్తి -విజయపురం (నగరి) :** మున్సిపల్ పరిధి ఏఎన్ కండ్రిగ కాలనీ మలుపు వద్ద చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో పివిజేంద్ర (62) అనే గీతకార్మికుడు మృతి చెందాడు. కుటుంబసభ్యుల కథనం మేరకు.. ఆదివారం సాయంత్రం ఏఎన్ కండ్రిగ నుంచి సైకిల్‌పై బుగ్గదేవాలయానికి వెళుతుండగా ఎదురుగా ఇటుకల లోడ్డుతో వచ్చిన ట్రాక్టర్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో విజేంద్ర అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతునికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మంచి నైపుణ్యత సాధించాలి: సీఐ

**ప్రజాశక్తి -పుంగనూరు:** అకాడమీలో మంచి నైపుణ్యత సాధించి అందరికీ ఆదర్శంగా నిలవాలని అర్బన్ సీఐ సుబ్బరాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని కొత్త ఇండ్లు మహేష్ మార్షల్ అకాడమీని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాడమీ అనగానే మనం నేర్చుకున్న విషయాన్ని ప్రాక్టికల్‌గా అక్కడ తెలుసు కోవడం దానిపై అవగాహన పెంచుకొని అందులో నైపుణ్యత సాధించి మరి కొంతమందికి నేర్పించడమేనన్నారు. ఈ అకాడమీలో మహేష్ కూడా మరింత మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి రాష్ట్ర, దేశ స్థాయిలో పాల్గొనేలా చేయాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ శరన్ కుమార్, రోటర్ క్లబ్ ప్రెసిడెంట్ నానబల గణేష్ , అనిల్, కరాటే అసోసియేష్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జాయింట్ సెక్రటరీ, సభ్యులు పాల్గొన్నారు.



కృష్ణమ నాయుడు సన్మానిస్తున్న టిడిపి నాయకులు

## కృష్ణమనాయుడుకి ఘన సన్మానం

**ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు:** మండలానికి చెందిన పలువురు టిడిపి నాయకులు పెనుమూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణమనాయుడుని ఆదివారం ఘనంగా సన్మానించారు. మిట్ట కొత్తూరు గ్రామంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణ నాయుడు నివాసానికి మాజీ సర్పంచ్ నియాజ్ అలీ, మాజీ తూగుండ్రం పీహెచ్‌సి ఛైర్మన్ నరసింహులు నాయుడు, టిడిపి మాజీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మురళి, టిడిపి జిల్లా లీగల్ సెల్ కమిటీ మెంబర్ లాయర్ అంజత్‌అలీ, టిడిపి మండల మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అతేహర్ అలీ, టిడిపి నాయకులు శంకర్, వెంకటేష్ వెళ్లి పుష్పగుచ్చం అందించి ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణమనాయుడు మాట్లాడుతూ ఈ పదవితో తనకు మరింత బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ'

**ప్రజాశక్తి-తవణంపల్లి:** వైసిపి మండల కన్వీనర్ హరిరెడ్డి ఆధ్వర్యంలో తవణంపల్లి మండల కేంద్రంలో 'బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ' కార్యక్రమం ఆ పార్టీ నాయ కులు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ మండల నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో వుంటూ ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలు నెరవేర్చకపోవడంపై ప్రజలకు 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ' కార్యక్రమం ద్వారా నిజాలు తెలపాలన్నారు. వైసిపి కార్యకర్తలు, నాయకులు గ్రామ స్థాయిలో పంచాయతీ స్థాయిలో ప్రజల వద్దకు చంద్రబాబు మోసాలను తీసుకు వెళ్లాలన్నారు. ప్రతి ఒక్కరికీ సూపర్ సిక్స్ పథకాలను మోసాలను తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సిద్దంపల్లి హరి రెడ్డి, కిషోర్‌రెడ్డి, సేతురాం, బాబురెడ్డి మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

## మాజీ మంత్రిని కలిసిన నాయకులు

**ప్రజాశక్తి- పూతలపట్టు:** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పూతల పట్టు మండల నాయకులు కలిశా రు. రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి జైల్లో ఉన్న కారణంగా ఆయనను కలిసి సంఘీభావం తెలిపారు. అనంతరం పూతలపట్టు నియోజకవర్గంలోని పార్టీ విషయా లపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమం లో మండల కో ఆప్షన్ నెంబర్ ఖాదరవల్లి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన నాయకులు

కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

## 70 మందికి కంటి వైద్య పరీక్షలు

**ప్రజాశక్తి- పలమనేరు:** పలమనేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుప్పం పిఈఎస్ వైద్యశాల వైద్యుల ఆధ్వర్యంలోఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఇందులో 70 మంది కంటి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఎంపిక చేసిన 25 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు కె ఆర్ జయశంకర్, సెక్రెటరీ డాక్టర్ మహమ్మద్ తెలిపారు. ఈ శిబిరానికి దాతగా లయన్స్ పత్తి శ్రీనాథ్ వ్యవహరించారు. ఆచ్చే నెలలో కంటి చికిత్స శిబిరం ఆగస్టు 24వ తేదీ ఆదివారం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఇందులో వైద్యులు డాక్టర్ నారాయణ, సిబ్బంది , లయన్స్ క్లబ్ ట్రస్ట్ ఛైర్మన్ చంద్రయ్య శెట్టి, సీనియర్ సభ్యులు ఎం శ్రీరాములు శెట్టి చంద్రమౌళి, పుగలెంది, రమేష్ బాబు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ కల్పించాలి

రెడ్డి శేఖర్ రాయల్

**ప్రజాశక్తి - వెదురుకుప్పం:** బలిజ కులస్తులకు ప్రభుత్వ రిజర్వేషన్ కల్పించి, న్యాయం చేయాలని బలిజ సంఘం వ్యవస్థాపకులు రెడ్డి శేఖర్ రాయల్ కోరారు. మండలంలోని పచ్చికాపల్లం గ్రామంలో బలిజ కులస్తుల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బలిజ సంఘం వ్యవ స్థాపకులు రెడ్డి శేఖర్ రాయల్ మాట్లా డుతూ బలిజ కులస్తులకు ప్రభుత్వ రిజర్వేషన్ కల్పించి, న్యాయం చేయాలని కోరారు. ఈనెల చివరన తిరుపతి జిల్లాలోని చంద్రగిరి నుంచి శ్రీవారి పాదాల వరకు జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి గోపి రాయల్ , శ్రీరామ్ గోపి రాయల్ వెదురుకుప్పం మండల ప్రెసిడెంట్ , తీర్థం భాస్కర్ రాయలు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న బలిజ సంఘం నాయకులు

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న ఏఈ ఎంఎస్ ప్రసాద్

### విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పరిశీలన

**ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి:** మండల కేంద్రంలోని బైరెడ్డిపల్లి -పుంగనూరు జాతీయ రహదారిలో ప్రతి శనివారం సంత నిర్వహిస్తారు. దీనికి తోడుగా పక్కనే ఎస్‌సి హాస్టల్ పిల్లలు కూడా తిరుగుతూ ఉంటారు. దీన్ని గమనించిన విద్యుత్ ఏఈ ఎమ్ ఎస్ ప్రసాద్ ఆదివారం క్షేత్రస్థాయిలో ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించారు. ప్రజలకు విద్యార్థులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా హాని కలగకుండా ఫెన్సింగ్ వేయాలని గుర్తించారు. తన సిబ్బందితో ఈ పనిని త్వరలో పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

### ముగిసిన జాతీయ నాటకోత్సవాలు

**ప్రజాశక్తి - తిరుపతి సిటీ:** అభినయ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ నాటకోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. మహతి ఆడిటోరి యంలో చివరి రోజు జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలు కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. 25ఏళ్ళుగా కళలను ప్రోత్సా హిస్తున్న అభినయ ఆర్ట్స్ వ్యవస్థాపక కార్యదర్శి బిఎన్ రెడ్డిని అభినం దించారు. ఈ వేదికపై ప్రదర్శించిన 'స్వేచ్ఛలో స్వీయ నియంత్రణ అవసరం' నాటకం ఆద్యంతం ప్రేక్షకులను అలరించింది. ఈ కార్యక్ర మంలో ఎన్డీఏ కూటమి నాయకులు వరప్రసాద్, కోదండ, కూరపాటి సురేష్, అభినయ ఆర్ట్స్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### వాకర్స్‌కు ఉచిత శాశ్వత సభ్యత్వం

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్:** తిరుపతి, కరకంబాడి రోడ్డు, వినాయకసాగర్ వద్ద నూతనంగా ఏర్పడిన వినాయకసాగర్ వాకర్స్ క్లబ్ అద్వర్యంలో వాకర్స్ సభ్యులకు గుర్తింపుకార్డులను వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ చేతులమీదుగా అందజేశారు. ఈ సంద ర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మానవ సేవయే మాధవసేవలో భాగంగా వినాయక సాగర్ వాకర్స్ క్లబ్ కార్యవర్గం నూతనంగా క్లబ్‌లో ఎటువంటి రుసుము లేకుండా వాకర్స్ సభ్యులకు ఉచితంగా సభ్యత్వం, గుర్తింపు కార్డు జారీచే స్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 350 మంది సభ్యులను చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్, వినాయకసాగర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు సుబ్రహ్మ ణ్యం రాజు, ఉపాధ్యక్షురాలు శాంతి నాడార్, కార్యదర్శి లాయర్ చంద్ర కోశాధికారి రామసుబ్బారెడ్డి, విజయకుమార్ రాజు, రాము, హరి, రమేష్ , నరసింహారెడ్డి , వరలక్ష్మి, శాంతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పవన్ ప్రసాద్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తున్న యువకులు

## ఘనంగా యువ నాయకుడి జన్మదినం

**ప్రజాశక్తి- ఎస్ఆర్పురం:** కొత్తపల్లి మిట్ట వైసిపి నాయకుడు, స్థానిక సర్పంచ్ డివి డిల్లయ్య తనయుడు పవన్ ప్రసాద్ జన్మదిన వేడుకలను అభిమానులు శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఎస్ఆర్ పురం మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ 49. కొత్తపల్లి మిట్ట కు చెందిన యువ నాయకుడు పవన ప్రసాద్ యువతకు చేదోడు వాదోడుగా ఉంటూ వృద్ధులకు యువతకు తనదైన శైలిలో సహాయం అందిస్తున్న పవన్ ప్రసాద్ పుట్టినరోజును యువతే ముందు ఉండి నిర్వహించారు. కొత్తపల్లి మిట్ట వాణిజ్య కూడలి లోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి కంచి విగ్రహం ముందు బాణ సంచాలు పేల్చి భారీ కేక్ కట్ చేసి మితాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిగ్ బాస్, మైఖేల్ సీకే బాబు వినయ్ సేవాగ్ వెంకటేష్, ముని తరుణ్ దామో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాశక్తి-ఏర్పేడు:** విద్యార్థులు డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఎలా ఉండాలనే దానిపై బాలల రక్షణ, సైబర్ భద్రత నిపుణులు రత్న శేఖర్ ఏర్పేడు సమీపంలోని ఎస్ఓఎస్‌లో ఏర్పాటుచేసిన సైబర్ భద్రతపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఏవైనా అనుమానస్పద ఆన్లైన్ ఘటనలు ఎదురైతే పెద్దలకు తెలియజేయాలని, మొబైల్, ఇంటర్నెట్, సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత సమాచారం రక్షణ, సైబర్ బుల్లియింగ్ నివారణ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పల్లాం, అక్కుర్తి గ్రామాల పిల్లలు, సత్యనారాయణ, మునిరత్నం, ఆనిమేటర్లు పాల్గొన్నారు.

### నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** నేరాలను నియంత్రించేందుకే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు గూడూరు ఒకటవ పట్టణ సీఐ శేఖర్ బాబు పేర్కొన్నారు. గూడూరు ఒకటవ పట్టణం, రాణి పేటలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తనిఖీలు చేశారు. సరైన ధృవీకరణ పత్రాలు లేని 18 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని స్థానికులకు సూచించారు. ఈ తనిఖీల్లో ఒకటవ పట్టణ ఎస్ఐలు తిరుపతయ్య , రూరల్ ఎస్.ఐ మనోజ్ కుమార్, రెండో పట్టణ, చిల్లకూరు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

### మిస్సైల్ సృష్టికర్త ఏపీజే అబ్దుల్ కలాం

**ప్రజాశక్తి -పుంగనూరు :** మిస్సైల్ సృష్టికర్త, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గొప్ప శాస్త్రవేత్త అని అర్బన్ సీఐ సుబ్బరాయుడు అన్నారు. మినీ బైపాస్ రోడ్ అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్కే అయూబ్ ఖాన్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం సర్కిల్లో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐ సుబ్బరాయుడు మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం ఒక భారతీయ శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు, భారతదేశ క్షిపణి, అణ్వాయుధ కార్యక్రమాల అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు . ఆయన 2002 నుండి 2007 వరకు భారతదేశ రాష్ట్రపతిగా ఉన్నారని, ఆయన శాస్త్రీయ విజయాలు, ప్రజాదరణ ఆయనకు 'క్షిపణి మనిషి' 'ప్రజల అధ్యక్షుడు' అనే బిరుదులను తెచ్చిపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దళిత సంఘం నాయకుడు కృపాకర్, టిపిఎస్ నాగరాజు పాల్గొన్నారు.

## రైతుకు రూ.కోటి పరిహారం చెల్లించాలి: కాంగ్రెస్

**ప్రజాశక్తి -పుంగనూరు:** ఏనుగు దాడిలో మృతి చెందిన రైతు కుటుంబానికి కోటి రూపాయలు నష్ట పరిహారంగా చెల్లిం చాలని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, జిల్లా ప్రియాంక సేవ దళ్ అధ్యక్షుడు సజ్జాద్ బాష రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పుంగనూరు నియోజక వర్గంలోని సోమల మండలంలో శనివారం రాత్రి ఏనుగుల గుంపు దాడి చేసిన ఘటనలో రైతు మృతి చెందడం దురదృష్టకర సంఘటన అన్నారు. రైతుకు అటవీ శాఖామంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆ రైతు కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం ప్రకటించాలని కోరారు. ముఖ్యంగా వ్యవసాయం చేసే చోట ఏనుగులు రైతుల వద్దకు రాకుండా రక్షణకు ప్రత్యేక మైన ఏర్పాట్లు చేయాలన్నారు. రైతు పొలాల దగ్గర పెన్సింగ్ ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు.

## కార్పెంటర్ కుటుంబంలో ఆణిముత్యం

ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతల స్వీకరణ

**ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి:** మండలం కేంద్రంలోని నివసిస్తున్న కార్పెం టర్ కోదండఅచారి కుటుం బంలో అతని కుమారుడు ఆర్ హిమసాగర్ బాగా రాణిస్తూ అందరికీ ఆదర్శం గా నిలుస్తున్నాడు..

కార్పెంటర్ కోదండ అచారి కుటుంబంలో కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో అతని కుమారుడు ఆర్ హిమసాగర్ విద్యాభ్యాసంలో బైరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు నుండి 10వ తరగతి, ఇంటర్మీడియట్ మధు జూనియర్ కాలేజ్ కార్పెంటర్ కోదండ అచారి కుటుంబంలో పలమనేరులో ఇంజినీరింగ్ ఆదిశంకర కళాశాల గుంటూరు విద్యాభ్యాసం నిర్వహించి అంచ లంచెలుగా ఎదుగుతూ నేడు కస్టమ్స్, జీఎస్టీ, సెంట్రల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లుగా అన్నమయ్య జిల్లాలో పని చేస్తున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. తండ్రి కష్టార్జితంతో 'కష్టపడి చదివి మా కుటుంబానికి అండ దండగా నిలిచాడు' అంటూ తన కుమారుడిని చూసి మాకు గర్వంగా వుంది. వారి తండ్రి కోదండ అచారి, తల్లి శిరీష, వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

ఇన్‌స్పెక్టర్ డ్రస్‌లో వున్న హిమసాగర్

ఇన్‌స్పెక్టర్ హిమసాగర్ ఫ్యామిలీ

## రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు: టిడిపి

**ప్రజాశక్తి -యాదమరి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన దక్షతతో ఏడాది కాలంలోనే రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందని చిత్తూరు పార్లమెంటరీ టిడిపి వాణిజ్య విభాగం కార్యదర్శి విజయేంద్ర యాదవ్ అన్నారు. తొలి అడుగు ఇంటింటికి కార్యక్ర మంలో భాగంగా ఆదివారం యాదమరి మండలంలోని బొమ్మనుజేను, పాతపాలెం, మాదిరెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించారు. . ఈ సందర్భంగా విజయేంద్ర యాదవ్ మాట్లాడుతూ గడప గడపకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు తెలుసుకుని, ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను, అభివృ ద్ధి, సంక్షేమ పథకా లను వివ రిస్తూ వాటికి సంబం ధించిన కర పత్రాలను పంచు తూ ముందు కు సాగారు. ప్రజలు సమస్యలు తెలుసు కుంటూ వారి సమస్యలు తీర్చా లనే లక్ష్యంగా సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్ర మం చేపట్టారు. సూపర్ సిక్స్ అమలులో సామాజిక పింఛన్లు పెంపుదల, తల్లికి వందనం కార్యక్రమాలను అమలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో విజయేంద్ర యాదవ్

**IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) OF CHITTOOR**
**O.S.No: 08/2025**
Between
K.Subramanyam Naidu ...Plaintiff.
And
M.Ravi Kiran ...Defendant.
**SUIT SUMMONS TO THE DEFENDANT**
To
M.Ravi Kiran S/o late M.Balakrishna, Hindu, Employee, Aged about 50 years, Resident of D.No: 22-949/1, Muruganipalle, Kongareddipalle area, Chittoor town & district. Working in Commercial Tax office, Kattamanchi,Chittoor town & District
Sir,
Please take notice that the above suit was filed by the plaintiff against you for recovery of the suit amount and the said matter is posted to **07-08-2025** for your appearance in the said court. Please be present on **07-08-2025 at 10-30** a.m before the said court either in person or through your advocate. Otherwise, the matter will be decided
Sd/- **V.Lokanadha Naidu.**
Advocate for Plaintiff
Chittoor, 25-07-2025.

**IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) OF CHITTOOR**
**O.S.No: 06/2025**
Between
M.Ambika ...Plaintiff.
And
M.Ravi Kiran ...Defendant.
**SUIT SUMMONS TO THE DEFENDANT**
To
M.Ravi Kiran S/o late M.Balakrishna, Hindu, Employee, Aged about 50 years, Resident of D.No: 22-949/1, Muruganipalle, Kongareddipalle area, Chittoor town & district. Working in Commercial Tax office, Kattamanchi,Chittoor town & District
Sir,
Please take notice that the above suit was filed by the plaintiff against you for recovery of the suit amount and the said matter is posted to **07-08-2025** for your appearance in the said court. Please be present on **07-08-2025 at 10-30** a.m before the said court either in person or through your advocate. Otherwise, the matter will be decided
Sd/- **V.Lokanadha Naidu.**
Advocate for Plaintiff
Chittoor, 25-07-2025.

**IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) OF CHITTOOR**
**O.S.No: 10/2025**
Between
K.Nalini ...Plaintiff.
And
M.Ravi Kiran ...Defendant.
**SUIT SUMMONS TO THE DEFENDANT**
To
M.Ravi Kiran S/o late M.Balakrishna, Hindu, Employee, Aged about 50 years, Resident of D.No: 22-949/1, Muruganipalle, Kongareddipalle area, Chittoor town & district. Working in Commercial Tax office, Kattamanchi,Chittoor town & District
Sir,
Please take notice that the above suit was filed by the plaintiff against you for recovery of the suit amount and the said matter is posted to **07-08-2025** for your appearance in the said court. Please be present on **07-08-2025 at 10-30** a.m before the said court either in person or through your advocate. Otherwise, the matter will be decided
Sd/- **V.Lokanadha Naidu.**
Advocate for Plaintiff
Chittoor, 25-07-2025.

**IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE OF TIRUPATI.**
E.P. No. 119 of 2024 in OS 324 of 2021
Gotti Gajendra
**... Petitioner / D.Hr.**
Vs.
K.Mythili Devi and another
**...Respondents/J.Dr.**
To. JDr / Respondent No.1 K Myydhili Devi W/o Late Kondipati Dharmaiah, D.No. 14-1260, Kaveri Cross, Ram Nagar Colony, Chittoor.
**NOTICE**
Please take notice that the above E.P. is posted to 06.08.2025 for your appearance either in person or through your advocate. Failing which the above E.P. will be decided exparte.
(By the order of the Court)
**MATTA PURUSHOTHAM REDDY**
Advocate for Petitioner / D.Hrs.